Crime Mirror
QR Code

https://epaper.crimemirror.com/


# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
17-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 123

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# టీడీపీకి కనిపించని శత్రువు పవనే..!



- జనసేన విజయంలో టీడీపీ పాత్ర లేదా..?
- టీడీపీ ఓటర్లు జనసేనకు ఓటు వేయలేదా...?
- పవన్ కళ్యాణ్ రూపంలో టీడీపీకి వచ్చే ముప్పును...
- ఈ సత్యం చంద్రబాబు గ్రహించేదెప్పుడో..?

క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో

పవన్ కళ్యాణ్.. జనసేన అధ్యక్షుడు. 2024 ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించిన పార్టీకి నాయకుడు. 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేందుకు... ఏపీలో ఎన్డిఏ కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించాడు. కేంద్రంలోని బీజేపీ నాయకత్వంతో మంచి సంబంధాలు ఉన్నాయి పవన్‌కు. అయితే... రాజకీయాల్లో ఏ స్నేహమైనా... పొలిటికల్ లాభనష్టాల మేరకే ఉంటుంది. నిజం చెప్పాలంటే... పవన్ సాయంతో దక్షిణాదిలో పాగా వేయాలన్నదే బీజేపీ ప్లాన్ అన్న చర్చ ఉంది. అందుకే పవన్ కళ్యాణ్‌కు అంత ప్రాముఖ్యత ఇస్తున్నారు బీజేపీ పెద్దలు.

2లో



## శాంతికి యత్నించినప్పుడల్లా...

# నమ్మకద్రోహమే

- పాక్ తీరుపై ప్రధాని ధ్వజం
- ఇకనైనా తీరు మారాలని హితవు
- రష్యా, ఉక్రెయిన్ చర్చించుకోవాలి
- ఏదో సాధించేందుకే పైవాడు పంపాడు
- ప్రతి అడుగులోనూ నాకు తోడున్నాడు
- 140 కోట్ల భారతీయులే నా శక్తి, బలం

2లో

# ప్రజల రక్తం తాగినోడు జాతిపిత ఎట్లయితడు?



- లక్ష కోట్లు దోచుకున్నోడు.. టీవీ, పేపర్లు పెట్టినోడు..
- మహాత్ముడికి.. మందు లేనిదే లేవని కేసీఆర్‌కు పోలికా?
- తెలంగాణ జాతిపిత.. కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్
- పదేళ్లలో కేసీఆర్ రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేస్తే..
- 15 నెలల్లో రూ.1.53 లక్షల కోట్ల అసలు, మిత్తి కట్టాం



# తిట్ల పోటీ పెడితే రేవంత్‌కే ఫస్ట్‌ప్రైజ్

- అసలు నువ్వు మనిషివా? పశువువా?.. కేసీఆర్‌కు
- క్షమాపణ చెప్పాలి.. కాంగ్రెస్ ముసుగేసుకున్న బీజేపీ వ్యక్తివి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం
- కేటీఆర్‌తో విభేదాల్లేవని పునరుద్ఘాటన
- రేవంత్‌ను గద్దె దించేందుకే పోటీపడుతున్నామని వ్యాఖ్య

2లో

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహణ



అమరావతి: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు (3.15 గంటలు) పరీక్ష ఉంటుంది. చివరి పరీక్షను రంజాన్ సెలవు ఆధారంగా ఈ నెల 31 లేదా ఏప్రిల్

మిగతా 2లో



## కేసీఆర్ పాలనలాగే రేవంత్ పాలన


- అప్పులు, అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఒకటే
- ఎన్నికల్లో లబ్ధికోసమే హిందీపై డీఎంకే రాద్ధాంతం
- కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శలు

2లో

## హౌతీలపై అమెరికా దాడులు

**31మంది మృతి**

వెస్ట్ పామ్ బీచ్ (యూఎస్): అంతర్జాతీయ జలాల్లో రాకపోకలు సాగించే అమెరికా రవాణా నౌకలు, యుద్ధనౌకలే లక్ష్యంగా రాకెట్ దాడులకు తెగబడుతున్న యెమెన్‌లోని హౌతీ..., హజసర్కారు విరుచుకుపడింది. శనివారం



మిగతా 2లో




## శాంతికి యత్నించినప్పుడల్లా... నమ్మకద్రోహమే

న్యూఢిల్లీ: దాయాది దేశానికి విశ్వసనీయత అనేదే లేదని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. పాకిస్తాన్‌తో శాంతి కోసం ప్రయత్నించిన ప్రతిసారీ వైరం, నమ్మకద్రోహమే ఎదురయ్యాయన్నారు. ఇక పరస్పర విశ్వాసాన్ని పాదుగొల్పాల్సిన బాధ్యత పాక్‌దేనని స్పష్టం చేశారు. అమెరికా కృత్రిమ మేధ పరిశోధకుడు అలెక్సీ అలెగ్జాండ్రోవిచ్ ఫ్రిడ్‌మ్యాన్ నిర్వహించిన 'లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్' పాడ్‌కాస్ట్‌లో మోదీ పాల్గొన్నారు. తన బాల్యం, చాయ్‌వాలా రోజులు మొదలుకుని చావుపుట్టుకల దాకా పలు అంశాలపై మనోగతాన్ని పంచుకున్నారు. "నా శక్తి నా పేరులో లేదు. నా వెనక దన్నుగా నుంచున్న 140 కోట్ల పై చిలుకు భారతీయుల్లో దాగుంది" అని అభిప్రాయపడ్డారు. ఏదో సాధించేందుకే పైవాడు నన్నిక్కడికి పంపాడు. ఆ ప్రయత్నాల్లో నేను ఏనాడూ ఒంటరిగా లేను. నన్నిక్కడికి పంపిన ఆ శక్తే అన్నివేళలా నాకు తోడుగా నిలుస్తూ వస్తోంది" అని అభిప్రాయపడ్డారు. "నేను శక్తిమంతుడినని ఎన్నడూ అనుకోను. అలా చెప్పుకోను కూడా. వినయంతో కూడిన ప్రధాన సేవకున్ని మాత్రమే అని చెప్పుకుంటా" అన్నారు. వివరాలు ఆయన మాటల్లోనే... పాక్‌తో భారత్ ఎన్నోసార్లు శాంతియత్నాలు చేసింది. ఆ దేశంతో దౌత్య సంబంధాల మెరుగుదలకు ఎన్నడూ లేనంతగా కృషి చేశా. నా ప్రమాణస్వీకారానికి కూడా ఆహ్వానించా. కానీ ప్రతిసారీ వారినుంచి శత్రుత్వం, నమ్మకద్రోహమే స్వాగతం పలికాయి. పాక్‌లో అస్థిరత, అశాంతి, ఉగ్రవాదం తిష్టవేశాయి. ఇప్పటికైనా మార్పొస్తుందని, వాళ్లు శాంతిపథంలో పయనిస్తారని ఆశిస్తున్నాం. పాక్ ప్రజలు కూడా శాంతి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులు ఉక్రెయిన్, రష్యా మధ్య అర్థవంతమైన చర్చలకు అవకాశం కల్పిస్తున్నాయి. ముందుగా ఆ రెండు దేశాలూ చర్చించుకోవడం అవసరం. అమెరికాతో సహా ఎన్ని దేశాలు అండగా ఉన్నా యుద్ధక్షేత్రంలో పరిష్కారాలుండవని ఉక్రెయిన్ కూడా గ్రహించాలి. చర్చలు, సంప్రదింపులే మార్గం. రెండు దేశాలతోనూ నాకు సత్సంబంధాలున్నాయి. యుద్ధం పరిష్కారం కాదని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు నేరుగా చెప్పగలను.

## తిట్ల పోటీ పెడితే రేవంత్‌కే ఫస్ట్‌ప్రైజ్



హైదరాబాద్, : హైదరాబాద్‌లో అందాలు పోటీలు పెడుతున్న ప్రభుత్వం.. అబద్ధాలు, తిట్ల పోటీలు కూడా పెడితే అందులో ముఖ్యమంత్రికే మొదటి బహుమతి వస్తుందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి ముఖ్యమంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్‌ను మార్చురీకి పంపాలని అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్.. ఆ మాటను మార్చి బీఆర్ఎస్ పార్టీని అన్నానని చెప్పడం హాస్యాస్పదమని హరీశ్ అన్నారు. సీఎం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడమే కాక కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు చూస్తే ఆయన కాంగ్రెస్ ముసుగేసుకున్న బీజేపీ వ్యక్తిని అర్థమైందన్నారు. ప్రతిపక్ష నేత పదవి కోసం కేటీఆర్, హరీశ్ కొట్టుకుంటున్నారని సీఎం చెప్పిన మాటలను కొట్టిపారేశారు. రాష్ట్రానికి శనిలాంటి సీఎం రేవంత్‌రెడ్డిని గద్దె దించేందుకు తాను, కేటీఆర్ పోటీపడి పనిచేస్తామని చెప్పారు. జర్నలిస్టులను పట్టుకొని బట్టలూడదీసి రోడ్డుమీద కొడతామన్న రేవంత్ రెడ్డి భాష జుగుప్సాకరంగా ఉందని అన్నారు. సీఎం భాషను మార్చుకోవాలని హితవు పలికారు. సీఎంకే కాదు ఎదుటివారికి భార్యాబిడ్డలు, కుటుంబాలు ఉంటాయని, తనదాకా వస్తే కానీ సీఎంకు తెలియలేదా? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను కాల్చిపారేయాలని, ప్రగతిభవన్‌ను పేల్చేయాలని, అలాగే కేటీఆర్ కుమారుడిని ఉద్దేశించి అన్న మాటలను, తన(హరీశ్‌రావు) ఎత్తుపై సీఎం రేవంత్ గతంలో అన్న మాటలను ఈ సందర్భంగా గుర్తు చేసిన హరీశ్‌రావు.. అసలు నువ్వు మనిషివా..? పశువువా..? అంటూ ముఖ్యమంత్రిని నిలదీశారు. గతంలో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలన్న కాంగ్రెస్ ఇప్పుడు రుసుము చెల్లించాలని పేదలను వేధిస్తోందని ఆరోపించారు. ఫార్మాసిటీ భూములను రైతులకు తిరిగివ్వాలని, లేదంటే ఫార్మాసిటీని నిర్మించి యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు ప్రభుత్వాన్ని బండకేసి కొట్టారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసిందని హరీశ్ తెలిపారు. మధిర, కొడంగల్, సిద్దిపేట ఎక్కడైనా సరే వందశాతం రుణమాఫీ జరిగినట్టు నిరూపిస్తే ముక్కునేలకు రాస్తానని సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టికి సవాల్ చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగాలివ్వలేదని అసత్యాలు చెబుతున్న రేవంత్ రెడ్డికి దమ్ముంటే.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఉద్యోగాల కల్పనపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే గ్రూప్-1, 2, 3 పోస్టుల భర్తీలో అచ్చంగా తెలంగాణ పిల్లలకు ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఉద్యోగాల సంఖ్య ఆరేడు వేలకు మించదని అన్నారు. గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్లు, నియామక ప్రక్రియను తన గొప్పగా చూపెట్టేందుకు సీఎం అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు.

## హౌతీలపై అమెరికా దాడులు

(మొదటి పేజీ తరువాయి)

హౌతీ స్థావరాలపై బాంబులు, రాకెట్లు, క్షిపణి దాడులతో బెంబేలెత్తించింది. ఈ దాడుల్లో ఇప్పటిదాకా 31 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని హౌతీ రెబెల్స్ ఆదివారం ప్రకటించారు. "మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే. 101 మందికి పైగా గాయపడ్డారు" అని హౌతీల ఆధ్వర్యంలో నడిచే ఆరోగ్య శాఖ ఆదివారం పేర్కొంది. హౌతీలకు ఇక మూడిందని ఈ సందర్భంగా ట్రంప్ ఘాటు హెచ్చరికలు కూడా జారీ చేశారు. "ఉగ్రవాదుల స్థావరాలు, వారి నేతలు, క్షిపణి రక్షణ వ్యవస్థలపై అమెరికా వైమానిక దాడులు కొనసాగుతాయి. అంతర్జాతీయ జలాల్లో స్వేచ్ఛగా సముద్రయానం చేయకుండా ఏ ఉగ్ర శక్తీ ఇక అమెరికాను ఆపలేదు. స్వేచ్ఛాయుత సరకు రవాణాయే మా లక్ష్యం" అని తన సోషల్ సైట్ 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. హౌతీలకు ఇకనైనా మద్దతు మానుకోవాలని ఇరాన్‌ను హెచ్చరించారు. అమెరికా వైమానిక దాడుల వల్ల యెమెన్ రాజధాని సనాతో పాటు ఉత్తర ప్రావిన్స్ సాదలోనూ పేలుళ్లు సంభవించాయి. ఆదివారం తెల్లవారుజామున హొదైదా, బైదా, మరీబ్ ప్రావిన్స్‌ల్లోనూ వైమానిక దాడులు జరిగినట్లు హౌతీలుధ్రువీకరించారు. వైమానిక దాడులు ఇక రోజూ కొనసాగవచ్చని అమెరికా ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. వీటికి బెదిరేది లేదని హౌతీలన్నారు. "అమెరికాకు దీటుగా బదులిస్తాం. గాజాకు తోడుగా నిలుస్తాం. ఎలాంటి సవా ళ్లు ఎదురైనాసరే ఒంటరిగా వదిలేయలేం" అని హౌతీ మీడియా కా ర్యాలయం ఉపసారథి నస్రుద్దీన్ అమీర్ ప్రకటించారు. ఇజ్రాయెల్‌కు బుద్ధి చెప్పేందుకు ఆ దేశ నౌకలపై మాత్రమే దాడులు చేస్తున్నామని హౌతీలు గతంలో చెప్పారు. కానీ వారి దాడులతో ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ ఏడెన్, బాబ్ ఎల్%-%మ్యాన్‌డేబ్ జలసంధి, అరేబియా సముద్రాల్లో సరుకు రవాణాకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని అమెరికాతో పాటు పలు దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తంచేయడం తెల్సిందే. వారిప్పటిదాకా 100కుపైగా రవాణా నౌకలపై దాడులకు పాల్పడ్డారు. దాడుల భయంతో నౌకలు ఆఫ్రికా చుట్టూ తిరిగి వెళ్తుండటంతో సరుకు రవాణా సమయం, వ్యయం భారీగా పెరిగిపోతున్నాయి.


## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఒకటో తేదీన నిర్వహిస్తారు. 2024%-%25 విద్యా సంవత్సరానికిగాను రాష్ట్రవ్యాప్తంగా 6,49,884 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 6,19,275 మంది రెగ్యులర్, 30,609 మంది ప్రైవేటు విద్యార్థులు ఉన్నారు. రెగ్యులర్ విద్యార్థుల్లో ఇంగ్లిష్ మీడియంలో 5,64,064 మంది, తెలుగు మీడియంలో 51,069 మంది, ఉర్దూలో 2,471 మంది, హిందీలో 16 మంది, కన్నడలో 623 మంది, తమిళంలో 194 మంది, ఒడియాలో 838 మంది పరీక్షలు రాసేందుకు ఎన్‌రోల్ చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,450 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశారు. వాటిలో 163 సమస్యాత్మక సెంటర్లుగా గుర్తించి సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నారు. పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారు. హాల్‌టికెట్ చూపించి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. పరీక్ష సెంటర్ల వద్ద 144 సెక్షన్ కొనసాగుతుందని పదో తరగతి పరీక్షల విభాగం ఉత్తర్వులు జారీచేసింది. ఇన్విజిలేటర్లతోపాటు సెంటర్లలో విధులు నిర్వర్తించే పోలీసులు, ఏఎన్ఎంలతో సహ ఎవరూ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకూడదని స్పష్టంచేసింది.

# టీడీపీకి కనిపించని శత్రువు పవనే..!

(మొదటి పేజీ తరువాయి)



పవన్ కళ్యాణ్.. జనసేన అధ్యక్షుడు. 2024 ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించిన పార్టీకి నాయకుడు. 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేందుకు... ఏపీలో ఎన్డిఏ కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించాడు. కేంద్రంలోని బీజేపీ నాయకత్వంతో మంచి సంబంధాలు ఉన్నాయి పవన్‌కు. అయితే... రాజకీయాల్లో ఏ స్నేహమైనా... పొలిటికల్ లాభనష్టాల మేరకే ఉంటుంది. నిజం చెప్పాలంటే... పవన్ సాయంతో దక్షిణాదిలో పాగా వేయాలన్నదే బీజేపీ ప్లాన్ అన్న చర్చ ఉంది. అందుకే పవన్ కళ్యాణ్‌కు అంత ప్రాముఖ్యత ఇస్తున్నారు బీజేపీ పెద్దలు. ఎన్డిఏ కూటమి పేరుతో ఇప్పటికే ఏపీలో అధికారం పంచుకుంటోంది బీజేపీ. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబే కావొచ్చు.. కానీ... డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్ కూడా.. తానేమీ తక్కువ కాదన్న రీతిలో ఆలోచిస్తున్నారు. కొన్ని సార్లు... ఎవరినీ సంప్రదించకుండా సొంత నిర్ణయాలు కూడా తీసుకున్నారు. అయినా... సీఎం చంద్రబాబు గానీ, టీడీపీ నేతలు గానీ ఖండించలేని పరిస్థితి ఉంది. జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ స్పీచ్ చూస్తే... ఏపీలో ఎన్డిఏ కూటమి విజయానికి తానే కారణమన్న రీతిలో ఉంది. 40ఏళ్ల పార్టీ టీడీపీని కూడా ఆయనే బతికించారట. ఎన్డిఏ కూటమిని నిలబెట్టారట. ఆ మాటల్లో విజయగర్వం కనిపిస్తోంది. జనసేనకు అంత సత్తా ఉండి ఉంటే.. ఎన్నికల్లో ఒంటరిగా ఎందుకు పోటీచేయలేదు. జనసేనకు అంత ఓటు బ్యాంక్ ఉందా...? జనసేన విజయంలో టీడీపీ పాత్ర లేదా..? టీడీపీ ఓటర్లు జనసేనకు ఓటు వేయలేదా...? దీన్ని పవన్ కళ్యాణ్ ఎలా మర్చిపోయారు. మొన్నటికి మొన్న... కూటమితో కలిసే ఉంటామని.. అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు పవన్ కళ్యాణ్. విభేదాలు ఉన్నా... ఐక్యతగా ముందుకు వెళ్తామన్నారు. దీంతో టీడీపీ నేతలు ఊపిరిపీల్చుకుని ఉండొచ్చు. కానీ... పవన్ కళ్యాణ్ అన్న మాటపై నిలబడతారా..? అన్నది ఆలోచించాలి. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా కాలేదు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది. ఈ లోపు ఎప్పుడైనా... ప్రభుత్వ తీరుపై ప్రజల్లో వ్యతిరేకత వస్తే... అప్పుడు కూడా కూటమితో పవన్ కలిసి ఉంటారా..? తప్పులో భాగం పంచుకుంటారా...? టీడీపీ తీరును ఎండగట్టి... కూటమి నుంచి బయటకు రారన్న గ్యారెంటీ ఉందా...? పవన్ కళ్యాణ్ ఒక్కడే అయితే... అదో తీరు. కానీ... ఆయన వెనుక బీజేపీ ఉంది. ఏపీ, తెలంగాణలో అధికారం చేపట్టాలని కమలం పార్టీ ఎన్నో ఏళ్లుగా ఉవిళ్లూరుతోంది. ఆ పార్టీకి.. పవన్ కళ్యాణ్ రూపంలో ఒక మంచి అవకాశం వచ్చింది. అందుకే... పవన్ కళ్యాణ్‌ను పక్కన కూర్చోబెట్టుకుంటోంది. ఇది.. చంద్రబాబు బాగా ఆలోచించాల్సిన విషయం. చంద్రబాబుకు... రాజకీయాల్లో అపర చాణిక్యుడు అనే పేరు ఉంది. అయినా.. ఆయన పవన్ కళ్యాణ్ రూపంలో టీడీపీకి వచ్చే ముప్పును గుర్తించలేకపోతున్నారా..? పామును పక్కనే కూర్చోబెట్టుకుని పాలు పోస్తున్నారా...? పాముకు పాలుపోసినా.. కరవక మానదనే సామెతను చంద్రబాబు మర్చిపోయారా..? ఇప్పటికైనా మేలుకుంటే.. అది ఆయనకు, ఆయన పార్టీకి మంచిదనేది విశ్లేషకుల మాట. చంద్రబాబు ఇప్పటికీ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే టార్గెట్ చేస్తున్నారు. వైఎస్ జగన్... చంద్రబాబుకు ప్రత్యర్థే కాదనడంలేదు. కానీ కనిపించే శత్రువు కన్నా... కనిపించని శత్రువు ఎంతో ప్రమాదకరం. చంద్రబాబు ఫామ్‌లో ఉన్నంత వరకు టీడీపీకి డోకా ఉండదు. ఆ తర్వాత పరిస్థితి ఏంటి...? బీజేపీ-జనసేన ఒక్కటై టీడీపీని దూరం పెడితే.. ఏమవుతుంది..? అన్నది చంద్రబాబు ఇప్పటి నుంచే ఆలోచించాల్సి ఉంది. తెలుగు దేశం పార్టీ పరులపాలు కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రజల రక్తం తాగినోడు జాతిపిత ఎట్లయితడు?

తెలంగాణను జలగల్లాగా పీడించుకొని, ప్రజల రక్తం తాగినోడెవ్వడూ తెలంగాణకు జాతిపిత కారని అన్నారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో రూ.800 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన సభలో ఆయన మాట్లాడారు. 'ఇక్కడున్న ప్రజలను అడుగుతున్నా.. ఎవడయ్యా జాతిపిత? తాగుబోతోడు జాతిపిత అయితడా?' అని మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణకు జాతిపిత అట. మిత్రులారా.. మన జాతిపిత గురించి మీకు తెలుసు కదా? జాతిపితకు మందు వాసన పడతదా? గుజరాత్‌లోనే మందు బంద్ పెట్టించిండు. జాతిపిత గాంధీజీ ఆశ్రమాల్లో ఉన్నారు. మరి ఈ జాతిపిత వాసన లేకుండా నిద్ర లేస్తడా? ఆయన చిన్నచిన్న దళితవాడల్లో గడిపితే.. ఈయన వందల ఎకరాల ఫాంహౌసలో ఉంటున్నడు. ఈయన జాతిపిత ఎట్లయితడని నేను అడుగుతున్నా. జాతిపిత అంటే ఎవరు? ఏ పదవి లేకున్నా.. ఈ దేశం కోసం, స్వాతంత్ర్యం కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం సర్వం ధారపోసిన కొండా లక్ష్మణ్ బాపూజీనో.. ప్రొఫెసర్ జయశంకరో అవుతరు. అంతేకానీ, నోరు తెరిస్తే అబద్ధాలు చెప్పేటోడు.. తెలంగాణను దోచుకున్నోడు.. వందల ఎకరాల్లో ఫాంహౌసలు కట్టుకున్నోడు.. లక్ష కోట్ల రూపాయలు సంపాదించుకున్నోడు.. టీవీలు, పేపర్లు పెట్టుకుని అబద్ధాలను విషప్రచారం చేసేటోడు తెలంగాణకు జాతిపిత ఎట్లయితడని తాటిచెట్టు లాగా పెరిగినాయన (హరీశ్‌రావు)ను అడుగుతున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటు వాఖ్యలు చేశారు. తెలంగాణ వచ్చినప్పుడు ధనిక రాష్ట్రమని.. దాన్ని కేసీఆర్ చేతిలో పెడితే అప్పుల ఊబిలో కూరుకుపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఆ రోజు నెలకు రూ.500 కోట్ల అసలు, మిత్తి కట్టే అప్పుంటే.. ఈ రోజు అసలుకే ప్రతి నెలా రూ.6500 కోట్లు కడుతున్నామని చెప్పారు. మొత్తంగా రూ.8.29 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. వీటికి అసలు, మిత్తి రూ.1.59 లక్షల కోట్లు చెల్లించాల్సి వచ్చిందని చెప్పా రు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.20 లక్షల కోట్ల ఆదాయాన్ని తెచ్చుకుందని, ఆ డబ్బంతా ఎక్కడికి పో యిందని ప్రశ్నించారు. 'కేసీఆర్ చేసిన అప్పులకు రూ.1.53 లక్షల కోట్లు బ్యాంకులకు అసలు, మిత్తి కట్టినం. ఈ సొమ్ము ఉండుంటే 15 నెలల్లో 30 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేవాళ్లం. రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు లేకుండా చేసేవాళ్లం. 75 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసేవాళ్లం' అని రేవంత్ అన్నారు. పాపాల భైరవుడు ఫాంహౌ స్‌లో రెస్ట్ తీసుకుంటూ, తన వాళ్లతో మమ్మల్ని తిట్టిస్తున్నాడని ఆరోపించారు. రాష్ట్ర ఆదాయం, అప్పులపై ఉన్నది ఉన్నట్లుగా అసెంబ్లీలో చెబుతానని, ఆ ఆదాయాన్ని ఎలా వాడాలనేదానిపై ప్రజల సూచనలు తీసుకొని ముందుకెళ్తామని చెప్పారు. కేసీఆర్ చేసిన అప్పులకు రూ.88 వేల కోట్లు అసలు, రూ.65 వేల కోట్ల మిత్తి కట్టామంటే రాష్ట్రంలో ఎంత దారుణమైన పరిస్థితి ఉందో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ఇక అప్పులు చేయబోమన్నారు. తెలంగాణ ఆదాయా న్ని పెంచి, ప్రజలకు పంచాలనే ఆలోచనతో ఉన్నామని తెలిపారు. కేసీఆర్ పాపాల చిట్టా అసెంబ్లీలో చె ప్తానని, ఇది ఇంటర్వెల్ మాత్రమేననిబీ 19, 20 తేదీ ల్లో జరిగే సమావేశాల్లో ఇంకా చెబుతానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరిట రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, అందులో ఒక్క కాళేశ్వరానికే రూ.1.02 లక్షల కోట్లు పెట్టిందని రేవంత్‌రెడ్డి చెప్పారు. మూడేళ్లలోనే కాళేశ్వరం కట్టడం.. కూలడం జరిగిపోయాయని విమర్శించారు. అది కాళేశ్వం కాద ని, కూలేశ్వరమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాం లో ఒక్క ప్రాజెక్టు కట్టలేదని బావాబామ్మర్దులు మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల గురించి ఈ పిల్ల కాకులకు ఏం తెలుసని ధ్వజమెత్తారు. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలని సవాల్ చేశారు.

## కేసీఆర్ పాలనలాగే రేవంత్ పాలన

హైదరాబాద్: అప్పులు చేయడంలో రేవంత్ ప్రభుత్వం గత కేసీఆర్ ప్రభుత్వంతో పోటీ పడుతోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ఇసుక వ్యాపారం, లిక్కర్ దోపిడీ, అక్రమ భూముల వ్యవహారం, భూముల అమ్మకాలు, అప్పులు చేయడం, అహంకారపూరిత వ్యవహారశైలి గత బీఆర్ఎస్ పాలన తరహాలోనే ఇప్పుడూ ఉందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలుచేయకుండా మోసం చేస్తోందని ఆరోపించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదిహేను నెలల్లో రూ.152 లక్షల కోట్లు అప్పు చేసిందని గుర్తుచేశారు. గతంలో చేసిన అప్పులకు వడ్డీ కట్టేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. అప్పులు చేయటంలో గత బీఆర్ఎస్ పాలనకు, ప్రస్తుత కాంగ్రెస్‌కు తేడా లేదని విమర్శించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీతో పాటు, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజనపై డీఎంకే, కాంగ్రెస్ పార్టీల వైఖరి వారి దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని, హిందీ భాషను, డీలిమిటేషన్‌ను బూచిగా చూపించి తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.








# ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు

### అక్రమ కట్టడాల పై అధికారుల కొరడా..

### అక్రమ కట్టడాలపై స్పందించిన జిల్లా ఆర్డీవో



గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ కు కూతమెట్టు దూరంలో ప్రభుత్వ స్థలం ఉంది ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కట్టడాలపై ఆర్డీఓ, ఎంపీడీవో ఆదేశాల మేరకు మండలం గ్రామపంచాయతీ కార్యదర్శి అక్రమ కట్టడాల నిర్మాణాల పై చర్యలు తీసుకున్నారు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తామని గతంలోనే అధికారులు వారికి నోటీసులు అందజేశారు అయినా అధికారుల మాటలు పెడచెవున పెడుతూ అధికారుల మాటలను లెక్కచేయకుండా అక్రమదారులు నిర్మాణాలు కొనసాగిస్తున్నారు అధికారులు ఎన్నిసార్లు చెప్పినా వారు వినకపోవడంతో జిల్లా ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లారు ఆర్డీఓ స్పందించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని నిర్మాణానికి సంబంధించిన పరికరాలను గ్రామ కార్యదర్శి సహకారంతో గ్రామపంచాయతీ కార్యాలయానికి తరలించారు ఇలాంటి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తే కూల్చివేతలు తప్పవని వారికి తెలిపారు ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.

## టి.పి.సి.సి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ గారి సూచనల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పిలుపు మేరకు దిష్టి బొమ్మలు దహనం





**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి:** ఈరోజు జిల్లా కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారు. అందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పాత బస్టాండ్ సెంటర్ లో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ అధ్యక్షతన, పార్టీ శ్రేణులతో కలిసి కేటీఆర్ మరియు జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మల దగ్ధం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ లు మాట్లాడుతూ మొన్న శాసనసభలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల శాసనసభ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని, దళితులను అనేక రకాలుగా మోసం చేసిన బి.ఆర్.ఎస్ నాయకులు ఇకనైనా వారి ధోరణి మార్చుకోవాలని హెచ్చరించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పత్రికా విలేఖరులతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ గతంలో శాసనసభ సభ్యులు సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లును పాస్ చేసిన మీరాకుమార్ తెలంగాణకు వచ్చి కె.సి.ఆర్ ను అపాయింట్ మెంట్ అడిగితే ఇవ్వకపోగా, నేరెళ్ల దళితులను పరామర్శించడానికి వెళ్లిన మీరా కుమార్ ని, రాష్ట్ర నాయకులను అరెస్ట్ చేశారని, వారి పరాకాష్టకు నిదర్శనంగా మొన్న శాసనమండలి సభ్యులు జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ ను అవమాన పరచే విధంగా మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డిని , కె.టి.ఆర్ లు భవిష్యత్ లో ఇలా జరగకుండా వారి అధినాయకుడు కె.సి.ఆర్ చూడాలని, లేని పక్షంలో మా అధినాయకత్వం చూస్తూ ఉరోకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్, జిల్లా అనుబంధ అద్యక్షులు దొబ్బల సౌజన్య, కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం జిల్లా ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,నగర ఓబీసీ, మైనారిటీ ఎస్టి సెల్, అద్యక్షులు బాణాల లక్ష్మణ్,షేక్ అబ్బాస్ భేగ్ శంకర్ నాయక్,కార్పొరేటర్లు లాకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్,చామకురి వెంకటనారాయణ, మందడపు లక్ష్మీ మనోహర్, బండి నాగేశ్వరరావు, వాసీం, భూక్యా సురేష్ నాయక్, నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్, భీరెడ్డి రమేష్, కాసిన్ని శ్రీనివాస్, సాదె శంకర్, యాస బోయిన శ్రీశైలం,మహమూద్, యశ్వంత్ ,జాని, జాకీర్ హుస్సేన్, గుంటి భవాని, ఊరుకొండ్ చంద్రిక, బలుసు, లక్ష్మీ, జ్యోతి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

క్రైమ్ మిర్రర్, వలిగొండ: టిఆర్ఎస్ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్ జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట కలిపారని అన్నారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ గారి అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని, నెరేళ్లకు వెళితే అరెస్ట్ చేశారని, దళిత ముఖ్యమంత్రి చేస్తానని చేయకుండా అనేక రకాలుగా దళితులను మోసం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరిని గౌరవించుకోవడం మన కర్తవ్యం : మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరిని గౌరవించుకోవడం మన కర్తవ్యమని ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ఇంకా చాలా జాగ్రత్తగా మాట్లాడాలి కానీ ఒకరిని హేళన చేసి మాట్లాడినంత మాత్రాన గొప్ప విషయం కాదని టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ సభాపతి అయినటువంటి స్పీకర్ ని అవమానిస్తే రాష్ట్ర ప్రజలను అవమానించినట్టుగానే భావించాలి అని అటువంటి విషయం గతంలో మంత్రులుగా పనిచేసిన కేటీఆర్ కి అలాగే జగదీశ్వర్ రెడ్డికి తెలవకపోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేస్తే ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, బలింగని జంగయ్య, క్యారగారి శ్రీధర్, అమృత నాయుడు, గుర్రం లక్ష్మారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, సూర్ణగంటి విజయ్, బొల్లపల్లి కుమార్, పెద్దబావి బాబు, గిరి ముదిరాజ్, సామ వరుణ్, భాను తదితరులు పాల్గొన్నారు.






## వేణుగోపాల స్వామి శివాలయం ఆలయాలలో ధ్వజస్తంభాల ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల

**వేణుగోపాల స్వామి శివాలయం ఆలయాలలో తీర్థ ప్రసాదాలు స్వీకరించిన బీర్ల**

గుండాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండల కేంద్రంలోని శివాలయ వేణుగోపాలస్వామి ఆలయాల ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఆంజనేయ స్వామి విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య డిసిసి చైర్మన్ అండెం సంజీవరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ఆలయాలలో స్వామి అమ్మవారిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ధ్వజస్తంభాల వద్ద పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు తెలంగాణ రాష్ట్ర ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పూజలో వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనే ముంతల విమల వెంకటేశ్వర్లు మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి ద్యాప కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆలయ కమిటీ సభ్యులు నాయకులు యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ తర్వాతే పోటీ పరీక్షల ఫలితాలు ప్రకటించాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1, 2, 3 లతో పాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ తెలిపారు. పోటీ పరీక్షల ఫలితాలు నిలిపివేయాలని నిరసిస్తూ కల్వకుర్తిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన అధ్యక్షులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద నరేష్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ బి సి డి చట్టసభల్లో అమలు చేయాలని ఏబిసిడి అమల్లోకి వచ్చిన తర్వాతనే గ్రూపు , గ్రూపు 2, గ్రూపు 3 ఫలితాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరసన దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంఈఎఫ్, ఎంఎస్ఎఫ్ వివిధ అనుబంధ సంఘాలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భీమని వీరస్వామి, కిరణ్ మాదిగ, ముప్పిడి కృష్ణ మాదిగ, భాస్కర్ మాదిగ, శేఖర్ మాదిగ, రామరాజు మాదిగ, బొల్లె జగన్ మాదిగ, కరణ్ మాదిగ, కలకొండ శ్రీను మాదిగ, జంగయ్య, ఎంఎస్ఎఫ్ దేవరాజు, కానుగుల జంగయ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు



క్రైమ్ మిర్రర్,మంగపేట: ములుగు జిల్లాను అభివృద్ధి చేస్తున్న మంత్రి సీతక్కను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు విమర్శలు చేస్తున్నాడని సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ములుగు నియోజకవర్గాన్ని,ఏటూరునాగారం ప్రజలను పట్టించుకున్న దాఖలాలు లేవని,మంత్రిగా సీతక్క ఉండటం వల్లనే ఏటూరునాగారంకు రూ,6.5 కోట్లతో బస్సు డిపో,మండల కేంద్రానికి సెంట్రల్ లైటింగ్,ఏటూరునాగారం నుండి రామన్న గూడెం వరకు రోడ్డు నిర్మాణం,మంగపేటకు రూ, 10కోట్లు,కన్నాయిగూడెంకు రూ, 15 కోట్లతో అభివృద్ధి పనులు,కొండాయి బ్రిడ్జికి రూ,16 కోట్ల నిధులు పెంచి టెండర్ ప్రక్రియ జరుగుతుందని ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూన్నా అభివృద్ధి చేయడం లేదని విమర్శించడం మానుకోవాలని అసలు మంత్రి సీతక్క గురించి మాట్లాడే అర్హత లక్ష్మణ్ బాబు కు లేదని అన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్...!

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య....!

## స్పీకర్ పై వ్యాఖ్యలకు నిరసగా ఎమ్మెల్యేలు కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం...!

## ఎమ్మెల్యేలు అనుచితంగా, మాట్లాడడం అగౌరపరచడం సరికాదని ఆగ్రహ వ్యక్తం...!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్లా ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ వారి దిష్టిబొమ్మలను ఆదివారం వికారాబాద్ జిల్లాలో నవాబ్ పేట్ మండల కేంద్రలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో దహనం చేసి భారాస ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ స్పీకర్ దళితుడు అయినందునే ఉన్నతవర్గాల ఎమ్మెల్యేలు అతని పోడియంపై విరుచుకుపడి అగౌరవపర్చడం సరికాదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.సభా మర్యాదలు పాటించకుండా స్పీకర్ను ఎమ్మెల్యేలను అనుచితంగా మాట్లాడడం సరికాదన్నారు.వెంటనే జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.అసెంబ్లీలో స్పీకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను సమర్ధిస్తున్న కేటిఆర్, హరీష్ రావు ఆంతర్యంలో దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్ పార్టీకి కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు.రాజ్యంగా బద్దమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,శివ ప్రసాద్,రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్,మాజీ సర్పంచ్ వడ్డె రాములు,మాజీ ఎంపిటిసి ఏక్బాల్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ బిసి సెల్ ప్రెసిడెంట్ శ్రీధర్,మాజీ ఉప సర్పంచ్ గోపాల కృష్ణ,సీనియర్ నాయకులు లక్ష్మణ్,సంగమేష్,మహేందర్





రెడ్డి,యాదగిరి,మల్లేశం, ప్రభాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, నర్సిములు,భూగంగం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోద సాహితి సర్వ సభ్య సమావేశం

### నూతన కార్యవర్గం ఏర్పాటు

### అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి తాండూరు చంద్రం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ప్రమోద సాహితి సర్వసభ్య సమావేశం చిట్యాల మున్సిపాలిటీలోని ప్రమోద సాహితి సర్వసభ్య వ్యవస్థాపకుడు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో 2025- 27 సంవత్సరమునకు నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగినవి ఎన్నికల అధికారి గోవర్ధన్ సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు నూతన కార్యవర్గంలో అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి తాండూరు చంద్రం, ఉపాధ్యక్షులు సిరి వేరు నరసింహ అద్దెల లక్ష్మారెడ్డి, కోశాధికారి కృష్ణ చిలువేరు, కార్యక్రమంలో జిట్ట రాజు ,సోమిరెడ్డి శంకర్ రెడ్డి ,నర్రా భిక్షం రెడ్డి ,దాసరి శ్రీరాములు, పిల్లల మర్రి కృష్ణ, కాసుల ఆంజనేయులు, కంచి రవికుమార్, కుకుడాల గోవర్ధన్ ,కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి ,సాగర్ల సత్తయ్య, పగిడిపాటి నరసింహ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగడి వాడి టీచర్ల సమావేశంలో పాల్గొన్న జిట్ట నాగేష్



చిట్యాల క్రైమ్ మిర్రర్: ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పీ యం శ్రీ పథకాన్ని రద్దు చేయాలని సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు జరిగిన అంగన్వాడీ టీచర్ల,ఆ యా సంయుక్త సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన నూతన జాతీయ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.అంగన్వాడీ టీచర్ల, ఆయా ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17,18 వ తేదీలలో నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ముందు జరిపే ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు దాడి అరుణ, ఫైళ్ళ పద్మ,దాచెపల్లి జ్యోతి, కొత్తపల్లి అపర్ణ, కోమటి రెడ్డి క్రిష్ణ వేణి, గీత, సునీత, అలివేలు మంగ, కోనేటి మమత, కనకమ్మ,జాయెధ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయినాథ్ మొబైల్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలో స్థానిక భువనగిరి రోడ్డు నందు గల సాయినాథ్ మొబైల్స్ ఎలక్ట్రానిక్ నిర్వాహకులు భానుక ఉదయ్ తన తండ్రి మరియు అన్న జ్ఞాపకార్థంగా తల్లి భానుక రేఖ చే చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మరియు చిట్యాల ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఉప్పల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపుర్, మార్చి 16(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఉప్పల ఆంజనేయులు- అండాలు దంపతుల కుమారుడు నరేష్- హిమబిందు దంపతుల వివాహం శ్రీ బాలాజీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో రజక కుల బంధువులు, ఉప్పల లింగన్న బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఏజిపిగా షబానా బేగం నియామకం





**కామారెడ్డి క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లాలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీలో మహిళా అధ్యక్షురాలుగా,న్యాయవాదిగా ఉన్నటువంటి షబానా బేగంను తెలంగాణ ప్రభుత్వం కామారెడ్డి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఏజిపిగా శనివారం నియమించింది.గత కొంతకాలంగా సమాచార హక్కుచట్టం 2005 పైన అనేక అవగాహన కార్యక్రమలు నిర్వహించి సామాజిక కార్యకర్తగా ఎదిగిన షబానా బేగం జిల్లా ఎజీపీగా నియమితులైన సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం మరియు ప్రతినిధులు ఆదివారం శాలువా కప్పి,బొకే,జ్ఞాపీకతో ప్రత్యేకంగా అభినందిస్తూ,ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కుచట్ట పరిరక్షణ కమిటీ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్,జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంవి భాస్కర్,జిల్లా మహిళా కార్యదర్శి సాట్ల జమున,కార్యదర్శి అస్మ నాగిన్,కామారెడ్డి పట్టణ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్





సంస్థాన్ నారాయణపుర్, మార్చి 16(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపుర్ మండల గుడిమల్కాపురం.శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో..సంస్థాన్ నారాయణపుర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల ఆంజనేయులు కుమారుడి వివాహ వేడుకకు హాజరై నరేష్-హిమ బిందు నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,యాదాద్రి జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శికిలమెట్ల శ్రీహరి, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ,గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, పాలకూర్ల గిరి గౌడ్, సాదు వెంకన్న గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మారెడ్డిగూడా లో అంగ రంగ వైభవంగా మల్లన్న బోనాలు

క్రైమ్ మిర్రర్ షాబాద్: షాబాద్ మండలంలోని తిమ్మారెడ్డి గూడ గ్రామంలో మల్లన్న స్వామి బోనాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. పోతురాజుల విన్యాసాలతో గ్రామ ఆడపడుచులు బోనాలను ఎత్తుకొని కాలి నడకన మల్లన్న స్వామి ఆలయానికి చేరుకొని ప్రదక్షిణలు నిర్వహించి కోణాలను సమర్పించాలి అనంతరం స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆ స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ యొక్క కార్యక్రమంలో తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ గుత్తి సునీతా రామస్వామి, తిమ్మారెడ్డి గూడా మాజీ సర్పంచ్ మద్దూరు శకుంతల పాండు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్, తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ మద్దూరి పాండు, గ్రామ ప్రజలు, గుత్తి చెన్నయ్య, మద్దురి మానయ్య, గుత్తి రాజు, గుత్తి గోపాల్, గుత్తి రాజేందర్, గుత్తి గోపాల్, గుత్తి రాజు, గుత్తి శ్రీనివాస్, గుత్తి సురేందర్, మద్దూరి గోపాల్ మద్దూరి సత్తయ్య, పులిమామిడి నర్సింలు, ప్యులిమామిడి మల్లేష్, మద్దూరి రాజు, మద్దూరి మహిపాల్, గుత్తి శ్రీశైలం, మద్దూరి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు

### కాంగ్రెస్ అంటేనే మోసం..

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



క్రైమ్ మిర్రర్, పెగడపల్లి : అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేశామని చెప్పడం తెలంగాణా ప్రజలను మోసం చేయడమేనని కాంగ్రెస్ అంటేనే మోసం అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. పెగడపల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి తెలంగాణా ఆదాయం ప్రతినెల పద్దెనిమిది వేల కోట్లని అందులో ప్రభుత్వం జీతాల రూపంలో అరువేల అయిదు వందల కోట్లు, గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీ రూపంలో మరో అరువేల అయిదు వందల కోట్లు చెల్లిస్తే మిగతా అయిదు వందల కోట్లు సంక్షేమ పథకాలకు సరిపోవడం లేదని చెప్పి ఇన్ని హామీలు అమలు చేశామని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. రైతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని రైతు భరోసా ఇవ్వకున్నా రెండు లక్షలు రుణమాఫీ చేయకున్న అయిదు వందలు బోనస్ రాష్ట్రములోని ఇంకా సగం మంది రైతులకు ఇవ్వకున్నా ఇచ్చినట్టు చెప్పడం అయిదు వందలకు సిలిండర్ ఇవ్వకున్నా ఇచ్చినట్టు చెప్పడం చూస్తే ఇక ఏఒక్క హామీ కూడా అమలు చేయకుండా చేతులు ఎత్తేయడమేనని అందుకే ప్రతి విషయానికి గత ప్రభుత్వం తప్పిదం వల్లే జరిగిందని నెట్టేయడం గత ప్రభుత్వం అప్పులు తప్పులు చేయడం వల్లే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే బిఆరెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి తేడా లేదని రెండు పార్టీలు ప్రజలను మోసం చేయడానికి కంకణం కట్టుకున్నాయని ఏద్దేవాచేశారు. హామీల అమలుకు గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారని అన్నారు.ఒక్క పెగడపల్లి మండలంలోని మూడు సహకార సంఘాల్లో దాదాపు అయిదు వందల మంది పైచిలుకు రైతులకు రుణమాఫీ కాలేదని జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంకెంత మంది రైతులు రుణమాఫీ కాకా ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకోవాలని అన్నారు.మహిళా సంఘాలకు అయిదు లక్షలు రుణమాఫీ చేసి పది లక్షలు వడ్డీలేని ఋణం ఇవ్వడం ప్రతినెలా 2,500/- స్కూటీల పంపిణి, తులం బంగారం అంటూ మహిళలను నాలుగు వేలు ఫించన్ అంటూ వృద్ధులను నిరుద్యోగ భృతి అంటూ నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు..

# మూసీ జల కాలుష్యాన్ని నివారించి, గోదావరి నది జలాల అందించాలి: సిపిఎం పోరు బాట







**భువనగిరి, మార్చి 16(క్రైమ్ మిర్రర్):** మూసీ జల కాలుష్యాన్ని నివారించి ప్రత్యమ్యంగా గోదావరి నది జలాల అందించాలని, గ్రామంలో ఇండ్ల మధ్యన ఉన్న కాలువను పైపులు వేసి పూడ్చి ప్రమాదాలను నివారించాలని, ఎక్కడికక్కడ గ్రామంలో పేరకుపోయినా చెత్తను తొలగించాలని, అన్ని వార్డులలో వీధిలైట్లను ఏర్పాటు చేయాలని, ఇండ్లు ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హత కలిగిన వారందరికీ ఇవ్వాలని సిపిఎం పోరు బాటలో భాగంగా భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో గ్రామ పర్యటన చేసి, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహా, గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గసభ్యులు ఏదునూరి మల్లేశం, మాజీ మండల కార్యదర్శి బోల్లెపల్లి కుమార్, మాజీ నీటి సంఘం చైర్మన్ గునుగుంట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దయ్యాల మల్లేష్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేశం, కడారి కృష్ణ బొల్లెపల్లి స్వామి,ఎదునూరు జమ్మయ్య, గంగనబోయిన పాండు, పిట్టల వెంకటేశం, బాలనరసింహ, తోటకూర మల్లేశం ఎండి అఫ్జల్, బొల్లెపల్లి క్రాంతి, గంగనబోయిన రాజు, నాన్నపురం నాగయ్య, భీమయ్య, కృష్ణ, దామోదర్ రెడ్డి, అందే లక్ష్మయ్య, చేగురు స్వామి తదితరులు పాల్గొన్నారు

# నేడు గుడిసె వాసులతో ఐటిడిఏ వరకు పాదయాత్ర

### పాల్గొననున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

వాజేడు, మార్చి 16, క్రైమ్ మిర్రర్ న్యూస్: ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రం శివారులోని గుడిసె వాసులకు (గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు) మంచినీళ్లు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని, ఇంటి పన్నులు కట్టించుకొని ఇంటికి నెంబర్లు కేటాయించాలని గుడిసె వాసులు నేడు సోమవారం గుడిసెల ప్రాంతం నుండి ఏటూరునాగారం ఐటీడీఏ వరకు పాదయాత్ర చేసి ధర్నా నిర్వహించి అనంతరం ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రా కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు తెలిపారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో మోడెం బాబురావు అధ్యక్షతన గుడిసె వాసులతో ఆదివారం జరిగిన సమావేశంలో కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ గత సంవత్సరంన్నర కాలంనుండి నివాసం ఉంటున్న పేదలకు సౌకర్యాలు కల్పించటంలో ప్రభుత్వం, అధికారులు విఫలం కావటంతో ప్రత్యక్ష పోరాటానికి గుడిసె వాసులు సిద్ధం అయ్యారని, దశల వారీగా పోరాటమే మార్గమని, అందులో భాగంగా నేడు గుడిసెల ప్రాంతం నుండి ఏటూరునాగారం ఐటీడీఏ వరకు పాదయాత్ర కొనసాగుతుందని, ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పార్టీ జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ లు పాదయాత్రలో పాల్గొని గుడిసె వాసులకు శాంఘిభవం తెలిపి వారి పోరాటానికి మద్దతుగా ఐటీడీఏ వద్ద ధర్నాలో పాల్గొంటారని, కావున గుడిసె వాసులు, పార్టీ సభ్యులు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు జెజ్జరి దామోదర్, కారం రవీందర్, మోడెం అశోక్, దువ్వూరి సాయి, కుర్సం ప్రవీణ్, గుడిసె వాసులు, తదితరలు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ..

క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి: ఖమ్మం ఖిల్లా మస్జీద్ నందు ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థన చేశారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ముస్లిం మైనారిటీ సోదరులందరు ఎంతో నిష్టతో ఈ రంజాన్ మాసం ఉపవాస దీక్షలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ కమర్,కార్పొరేటర్ మక్బుల్,షౌకత్ ఆలీ,నాగండ్ల కోటేశ్వరరావు,బిక్కసాని జస్వంత్,నజీముద్దీన్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజద్దీన్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,తోసిఫ్ ముజాహిద్,తోసిఫ్,అసద్,హరికృష్ణ,రాధాకృష్ణ,ఆసిఫ్ మున్నా,చంటి తదితరులు పాల్గొన్నారు.




# నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

### విజిబుల్ పోలీస్ కార్యక్రమంలో నేరేడ్మెట్ సిఐ సందీప్ కుమార్

**క్రైమ్ మిర్రర్ మల్కాజ్ గి రి:** నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం అవసరమని నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ సిఐ సందీప్ కుమార్ పేర్కొన్నారు. విజిబుల్ పోలీస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం డిఫెన్స్ కాలనీలో పాదయాత్ర నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దొంగతనాల నివారణ పట్ల ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రోడ్లపై యువత రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ఈవ్ టిజింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సైదులు, ప్రభాకర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగిడి సునీత మహేందర్ రెడ్డి



రాజపేట, మార్చి 16(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పాము కుంట గ్రామానికి చెందిన రంగా పాండు- శ్రీలత కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరుల ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, జల సాధన సమితి కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్,టిఆర్ఎస్ మండల యువజన విభాగ%శీ% అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, రంగ నరేష్, ఎండి కరీం, మాజీ ఎంపీటీసీ నరేష్ రెడ్డి, గజ్జల రాజు ఎర్రోకుల రాజు,తదితరులు పాల్గొన్నారు

# ప్రేమించి పెండ్లికి నిరాకరించిన వ్యక్తిపై యువతీ ఫిర్యాదు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) యువతిని ప్రేమించి పెండ్లికి నిరాకరించిన వ్యక్తిపై యువతి ఫిర్యాదుతో మీర్పేట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం జిల్లెల్లగూడ ప్రాంతానికి చెందిన యువతిని పూర్ణేశ్వర్ రెడ్డి అలియాస్ లడ్డు అనే వ్యక్తి ప్రేమించాడని పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకున్నాడని ఆ యువతి పెళ్లి విషయం ప్రశ్నించడంతో అతడు పెండ్లికి నిరాకరించడంతో యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని అందులో భాగంగా యువకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు.

# దళితుల అభివృద్ధికి పాటుపడండి

క్రైమ్ మిర్రర్, పెగడపల్లి: మండల కేంద్రంలో డిహెచ్పిఎస్ జగిత్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగిన జనరల్ బాడీ సమావేశానికి డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు మణుగూరు హనుమంత్ అధ్యక్షత వహించాడు. అనంతరం ముఖ్యఅతిథిగా డిహెచ్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ ముఖ్యఅతిథి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఆర్థికంగా ఎదగాలంటే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని సబ్ ప్లాన్ నిధులను ఇతర అభివృద్ధి పనులకే కాకుండా స్వయం ఉపాధి పథకాలు సంక్షేమ పథకాలకు అందించి దళితుల అభివృద్ధికి దోహదపడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గత ప్రభుత్వం దళిత బంధును దళితులకు పది లక్షలు ఇస్తే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ దళితులకు అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షలు ఇస్తామని ఇంతవరకు దాని గురించే మాట్లాడడం లేదని ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకుని అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైనటువంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12000 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైనటువంటి నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇవ్వాలని కోరారు. ఎస్సీ సంక్షేమానికి కేటాయింపులు గణనీయంగా తగ్గింపు ఖర్చులలో కోతలు విధించడం ద్వారా వివక్షత కొనసాగుతుందని మోడీ ప్రభుత్వమే స్వయంగా తోడుగా నిలిచిందని అన్నారు. 2025 26 సంవత్సరం మధ్య ఆర్థిక సంవత్సరాల్లో జనాభా దామాషా ఆధారంగా జరిగిన మొత్తం కేటాయింపుల్లో 20 శాతం జనాభా గలిగిన దళితులకు 16% కేటాయింపులు జరిగాయని ఎస్సీ వర్గాలకు న్యాయంగా చెల్లించాల్సిన 7.51 లక్షల కోట్ల రూపాయలను నిలిపివేయడంతో సమానం దీనితోపాటు 2017 18 లో ఎస్సీ సప్లై ను రద్దు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి ఇంటిగ్రేటెడ్ యంత్రాంగాన్ని ధ్వంసం చేసింది ఈ మార్పుల ఫలితంగా మూడోసారి ప్రధాని పదవి చేపట్టిన ఎస్సీ ఎస్టీలకు నిధులు కేటాయింపుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. ఇప్పటికైనా జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీ ఎస్టీలకు నిధులు కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్మణ్ డిమాండ్ చేశార. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు మణుగూరు హనుమంత్, డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రామిల్ల రాంబాబు, డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మంథని రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్, గంగ నరసయ్య మంతెన స్వామి, సుంకె ప్రకాష్ ఆత్మకూరు రాజేష్, బొమ్మల స్వామి, కుంటాల లచ్చయ్య, కొత్తూరు నరసయ్య, మల్లారపు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.





క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# సందీప్‌రెడ్డి షరతుల చిట్టా?

ఫౌజీ, ది రాజాసాబ్ సినిమాల షూటింగుల్లో అగ్రహీరో ప్రభాస్ బిజీగా ఉన్నారు. దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్' స్క్రిప్ట్, ప్రీప్రొడక్షన్ పనుల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. ప్రభాస్ తాను చేస్తున్న రెండు సినిమాలను ముగించే వరకూ సందీప్‌రెడ్డి సైలెంట్‌గానే ఉంటారట. 'స్పిరిట్' లొకేషన్‌లోకి ప్రభాస్ ఎంట్రీ ఇచ్చాక, ఇక పూర్తిగా తన ఆధీనంలోనే ఉండాలనే షరతుని ప్రభాస్ ముందుంచారట సందీప్‌రెడ్డి వంగా. ఇంకా ప్రభాస్ ముందు ఆయన ఉంచిన షరతులు ఇలా ఉన్నాయి. ' 'స్పిరిట్' పూర్తయ్యే వరకూ మరో సినిమా చేయకూడదు. ఆ లుక్‌తో బయట కనిపించకూడదు. వారానికి ఒకరోజో, రెండ్రోజులో కాల్షీట్లు ఇస్తే కుదరదు.. బంచ్‌గా కాల్షీట్లు కావాలి. బాడీ డబుల్స్‌పై ఆధారపడి షాట్లు తీయను.. నా లొకేషన్‌లో డూప్ ప్రస్తావన రాకూడదు..' ఇవీ సందీప్‌రెడ్డి కండీషన్లు. హీరో అనేవాడు సందీప్‌రెడ్డి వంగాకి సరండర్ అయితే.. అతను ఎలాంటి అవుట్‌పుట్ ఇస్తాడో.. అర్జున్‌రెడ్డి, యానిమల్ సినిమాలు చెప్పేశాయి. అందుకే ప్రభాస్ కూడా 'సరే' అన్నారట. ప్రస్తుతం ఈ షరతుల చిట్టా ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నది. 'స్పిరిట్'లో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్‌ఆఫీసర్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. కరీనాకపూర్, సైఫ్ అలీఖాన్ దంపతులు ఇందులో విలన్లుగా నటిస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది చివర్లోకానీ, 2027 ప్రథమార్థంలోగానీ 'స్పిరిట్' విడుదలయ్యే అవకాశం ఉంది.





# కాశీ నేపథ్యంలో మహేశ్ సినిమా?

మహేష్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న జంగిల్ అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. లార్జర్ దేన్ లైఫ్ కథాంశాలతో వెండితెరపై మ్యాజిక్ చేస్తుంటారు రాజమౌళి. ఈ నేపథ్యంలో ఈ సినిమా కథేమిటన్నది అందరిలో ఆసక్తిని పెంచుతున్నది. అమెజాన్ అడవుల నేపథ్యంలో ట్రెజర్ హంట్ కథాంశమిదని గతంలో వార్తలొచ్చాయి. తాజా సమాచారం ప్రకారం ఈ కథలో కాశీ నేపథ్యం కీలకంగా ఉంటుందని తెలిసింది. భారతీయ పురాణాలతో సంబంధం కలిగిన అడ్వెంచరస్ జర్నీగా రాజమౌళి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. హనుమంతుడి స్ఫూర్తితో కథానాయకుడి పాత్రను తీర్చిదిద్దారని ప్రచారం జరుగుతున్నది. కాశీ నేపథ్య సన్నివేశాల కోసం హైదరాబాద్‌లో కాశీ పట్టణాన్ని తలపించేలా సెట్స్ నిర్మాణం జరుగుతున్నదని తెలుస్తున్నది. మైథాలజీ, హిస్టరీలతో కూడిన అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా రాజమౌళి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం ఒడిశాలోని కోరాపుట్ పర్వతపంక్తుల్లో ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నది. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలోఉంది.

# మూలాలు మరచిపోతున్నారేమో!?



విజయాల విషయంలో బాలీవుడ్ ఈ మధ్య కాలంలో వెనుకపడ్డ మాట వాస్తవం. స్త్రీ2, ఛావా లాంటి అరుదైన మెరుపులు కూడా అప్పుడప్పుడే తారసపడుతున్నాయి. ఇటీవల జరిగిన ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సీనియర్ బాలీవుడ్ రచయిత జావేద్ అక్తర్ ఈ విషయంపై మాట్లాడారు. 'గతంతో పోలిస్తే బాలీవుడ్ సినిమాలకు హిందీ ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాలేకపోతున్నారు. ముక్కూ మొహం తెలియని దక్షిణాది హీరోల సినిమాలు ఇక్కడ వందలకోట్లు వసూలు చేస్తున్నాయి. బాలీవుడ్ సినిమాలు ఇలా వెనుకబడటంపై మీ అభిప్రాయం ఏంటి?'అని అదే వేడుకలో పాల్గొన్న బాలీవుడ్ అగ్ర నటుడు ఆమిర్‌ఖాన్‌ను జావెద్ ప్రశ్నించారు. దీనిపై ఆమిర్ మాట్లాడుతూ 'ప్రేక్షకులకు వినోదాన్ని అందించడంలో హిందీ రచయితలు, దర్శకులు కాస్త ఎక్కువ స్వేచ్ఛ తీసుకుంటున్నారేమో!?. శ్రుతిమించిన శ్రద్ధతో మూలాలు మరిచిపోతున్నారేమో!?. భావోద్వేగాలను మిళితం చేయడంలో, జీవితాల్లోని వివిధ కోణాలను స్పృశించడంలో మనం వెనుకబడుతున్నామేమో!?. నావరకూ నా మనసు లోతుల్లో ఏది అనిపిస్తే అదే చేస్తా. హిట్ ఫ్లాపుల గురించి అస్సలు ఆలోచించను. ప్రతి దానికీ హంగులు, రంగులు దిద్దాల్సిన పనిలేదు.

# చౌర్యపాఠం ఓ సరదా ప్రయాణం

దర్శకుడు నక్కిన త్రినాథరావు నిర్మిస్తున్న క్రైమ్ కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'. నిఖిల్ గొల్లమారి దర్శకుడు. ఇంద్రరామ్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఏప్రిల్ 18న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా టీజర్‌ని మంగళవారం విడుదల చేశారు. హీరో నాగచైతన్య ఈ టీజర్‌ని లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. థ్రిల్లింగ్ క్రైమ్ ఎలిమెంట్స్‌తో.. డార్క్ హ్యూమర్ బ్లెండ్‌తో టీజర్ ఆసక్తికరంగా సాగింది. ఒక సరదా ప్రయాణంలా సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, మస్త్ అలీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, కెమెరా: కార్తీక్ ఘట్టమనేని, సంగీతం: దేవ్ జాంద్, సహనిర్మాత: చూడామణి, నిర్మాణం: నక్కిన నెరేటివ్.





# రెట్టింపు వినోదం పక్కా

'ఈ సినిమా విజయంపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నా. ఈ నెల 30న నా పుట్టినరోజు. సినిమా 28వ తేదీన వస్తున్నది. ఈ సినిమాతో దర్శకుడు వెంకీ నాకు బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వబోతున్నారు' అని అన్నారు నితిన్. ఆయన కథానాయకుడిగా వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన తాజా చిత్రం 'రాబిన్‌హుడ్' ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ప్రెస్‌మీట్‌ను నిర్వహించారు. నితిన్ మాట్లాడుతూ.. 'భీష్మ'కంటే డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారంటీ అని, అందరూ పొట్టచెక్కలయ్యేలా నవ్వుకుంటారని, ఎక్కడా అసభ్యత లేకుండా క్లీన్ కామెడీతో ఆకట్టుకుంటుందని చెప్పారు.

# మూడోసారి ముచ్చటగా?

విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'ఖుషి' తర్వాత మళ్లీ తెలుగు సినిమా చేయలేదు సమంత. తెలుగుతెరపై ఆమె పునరాగమనం కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు సామ్ టాలీవుడ్ రీఎంట్రీకి ముహూర్తం కుదిరినట్టు విశ్వసనీయ సమాచారం. సమంతతో జబర్దస్త్, ఓ బేబీ సినిమాలను తెరకెక్కించిన లేడీ డైరెక్టర్ నందినీరెడ్డి ఇటీవలే సమంతకు ఓ కథ వినిపించారట. దానికి సామ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తున్నది. సమంత కెరీర్‌లోనే 'ఓ బేబీ'ని మెమరబుల్ మూవీ అని చెప్పొచ్చు. మరి ఈ సారి సమంతతో నందినీరెడ్డి ఎలాంటి సినిమా చేస్తారో చూడాలి.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.